## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 85 | volume: 1, Issue:85 | శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా మోదీ

– మలేషియాలో ట్రంప్–మోదీ భేటీ రద్దు...

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న కీలకమైన ఆసియాన్ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో తాను వర్చువల్‌గా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆసియాన్–భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తొలుత ప్రధాని మోదీ ఈ సదస్సు నిమిత్తం మలేషియాతో పాటు కంబోడియాలో కూడా పర్యటించాలని ప్రణాళికలు రచించారు. అయితే, ఆయన ఈ సమావేశానికి హాజరుకావడం లేదని ప్రకటించడంతో, కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో, ఈ సదస్సులో జరగాల్సి ఉన్న ముఖ్యమైన ట్రంప్–మోదీ భేటీ ఈసారి కూడా రద్దు అయినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రధాని మోదీ సదస్సుకు వ్యక్తిగతంగా హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసేందుకు ఇష్టపడకే ప్రధాని చివరి నిమిషంలో తన ప్రణాళికను మార్చుకున్నారని కొందరు కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. కీలకమైన ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన ప్రభావం చూపాల్సిన సమయంలో ప్రధాని వ్యక్తిగతంగా హాజరుకాకుండా వర్చువల్‌గా పాల్గొనడం సరికాదని విపక్షాలు వాదిస్తున్నాయి. అయితే, దేశంలో జరుగుతున్న ముఖ్యమైన పరిణామాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు అనధికారికంగా తెలుపుతున్నాయి.



## మహాకూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్ ఖరారు!



పాట్నా: 23-10-2025 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రతిపక్ష మహాకూటమిలో నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌ను అధికారికంగా ప్రకటించడానికి కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నీ అంగీకరించాయి. ఈరోజు మధ్యాహ్నం పాట్నాలో జరగనున్న మీడియా సమావేశంలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. "చలో బీహార్, బద్లేం బీహార్" (పదండి బీహార్, మారుద్దాం బీహార్) అనే నినాదంతో తేజస్వి నేతృత్వంలో కూటమి ప్రచారాన్ని ప్రారంభించనుంది. యాదవ (14 శాతం), ముస్లిం (18 శాతం) వర్గాల ఓట్లను పూర్తిగా ఏకం చేయాలనే వ్యూహంలో భాగంగానే తేజస్విని బలంగా సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు మొగ్గు చూపినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే, ఈ కీలక పరిణామం నేపథ్యంలోనే కూటమి ప్రెస్ మీట్ పోస్టర్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా కలకలం రేపింది. ఈ అంశాన్ని లేవనెత్తిన బీజేపీ నేతలు, మహాకూటమిలో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం గౌరవం లేదని ఎద్దేవా చేశారు. మరోవైపు, నామినేషన్ల ఉపసంహరణకు నేడే చివరి రోజు అయినప్పటికీ, సీట్ల పంపకాలపై దాదాపు డజను స్థానాల్లో కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లోట్ ప్రయత్నిస్తున్నారు. మొత్తంమీద, తేజస్వి యాదవ్ సీఎం అభ్యర్థిగా ఖరారు కావడంతో బీహార్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.

## ప్రజా స్పందన చూస్తుంటే

### కాంగ్రెస్ గెలుపు లాంఛనమే



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ప్రజా స్పందన చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమేనని అన్నారు. బోరబండలో గురువారం మంత్రి సీతక్క విస్తృత ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గల్లీలో పుట్టి పెరిగిన యువకుడు నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజాస్పందన ఓర్వలేక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అవుతుందని పేర్కొన్నారు. బిజెపికి బీ టీమ్ గా బిఆర్ఎస్ పని చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు.

## "మగాడివైతే మాతో పోరాడు"

– పాక్ ఆర్మీ చీఫ్‌కు టీటీపీ కమాండర్ సవాల్...


ఇస్లామాబాద్: 23-10-2025 : పాకిస్థాన్‌లో ఉగ్రవాద దాడులు నిర్వహిస్తున్న తెహ్రీక్–ఏ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) సంస్థ, పాకిస్థాన్ సైనిక నాయకత్వాన్ని నేరుగా సవాల్ చేస్తూ ప్రకంపనలు సృష్టించింది. ఆ సంస్థ కీలక కమాండర్ ఒకరు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను లక్ష్యంగా చేసుకుని వీడియో సందేశం విడుదల చేశారు. ఉన్నతాధికారులకు యుద్ధ సవాల్: వీడియోలో కనిపించిన వ్యక్తిని టీటీపీ సీనియర్ కమాండర్ కాజిమ్‌గా గుర్తించారు. "సాధారణ సైనికులను చనిపోయేందుకు పంపడం ఆపి, నువ్వు నిజమైన మగాడివైతే మాతో పోరాడు. తల్లిపాలు తాగిన వాడివైతే మాతో యుద్ధం చెయ్" అంటూ ఆయన నేరుగా ఆర్మీ చీఫ్‌ను ఉద్దేశించి సవాల్ విసిరారు. ఈ హెచ్చరికలను పాకిస్థాన్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించి, ఈ నెల 21న కమాండర్ కాజిమ్ ఆచూకీ తెలిపిన వారికి 10 కోట్ల పాకిస్థానీ రూపాయల (పీకేఆర్) రివార్డును ప్రకటించింది. దాడి వివరాలను వెల్లడించిన టీటీపీ: టీటీపీ కమాండర్ ఈ నెల 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో పాక్ సైన్యంపై జరిపిన మెరుపుదాడికి సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేశారు. ఈ దాడిలో తమ దళాలు 22 మంది సైనికులను హతమార్చాయని, వారి ఆయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నాయని టీటీపీ ప్రకటించింది. అయితే, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఈ ఘటనలో కేవలం 11 మంది సైనికులు మాత్రమే మరణించినట్లు అధికారికంగా అంగీకరించింది.



## మెడపై తుపాకీ

### రష్యా సైన్యంలో చిక్కుకున్న హైదరాబాదీ యువకుడి దీనగాథ

– స్వదేశానికి రప్పించాలని విజ్ఞప్తి...



హైదరాబాద్/మాస్కో: ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఏజెంట్లు మోసం చేయడంతో రష్యా–ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో చిక్కుకుపోయిన హైదరాబాద్ యువకుడు మహమ్మద్ అహ్మద్ పంపిన సెల్ఫీ వీడియో దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. యుద్ధానికి వెళ్లనని చెబితే మెడపై తుపాకీ పెట్టి చంపుతామని బెదిరిస్తున్నారని, డ్రోన్ దాడిలో మరణించినట్లు చిత్రీకరిస్తామని సైనిక అధికారులు ఆందోళన కలిగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనతో పాటు శిక్షణ తీసుకున్న 25 మందిలో ఇప్పటికే 17 మంది మరణించారని, వారిలో ఒక భారతీయుడు కూడా ఉన్నాడని అహ్మద్ ఆ వీడియోలో వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన 37 ఏళ్ల మహమ్మద్ అహ్మద్, ముంబైకి చెందిన కన్సల్టెన్సీ ద్వారా నిర్మాణ రంగంలో ఉద్యోగం కోసం ఈ ఏడాది ఏప్రిల్‌లో రష్యాకు వెళ్లారు. అక్కడకు వెళ్లాక, నెల రోజుల పాటు పని ఇవ్వకుండా ఖాళీగా ఉంచిన తర్వాత అహ్మద్‌తో పాటు మరో 30 మందిని ఓ మారుమూల ప్రాంతానికి తరలించి, బలవంతంగా ఆయుధ శిక్షణ ఇచ్చారని ఆయన భార్య అఫ్షా బేగం విదేశాంగ మంత్రి జైశంకర్‌కు రాసిన లేఖలో ఆరోపించారు. శిక్షణ అనంతరం 26 మందిని ఉక్రెయిన్ సరిహద్దుకు తీసుకెళ్తుండగా, అహ్మద్ సైనిక వాహనం నుంచి దూకడంతో కుడి కాలుకు తీవ్ర గాయమైందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. యుద్ధం చేయడానికి నిరాకరించినందుకు తన భర్తను చంపేస్తామని బెదిరిస్తున్నారని, తమ కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం కాబట్టి, పక్షవాతంతో బాధపడుతున్న అత్త, ఇద్దరు పిల్లలతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అఫ్షా బేగం ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## హనుమకొండలో విషాదం

### విద్యార్థి మృతితో హైటెన్షన్..




హనుమకొండలో చిన్నారి మృతి సంచలనంగా మారింది. నయీంనగర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. ఈ పాఠశాలలో సురజిత్ ప్రేమ్ అనే విద్యార్థి (9) నాలుగో తరగతి చదువుతున్నాడు. విద్యార్థిని ఆస్పత్రికి తీసుకొచ్చేలోపే బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు చెబుతున్నారు. తీవ్ర తలనొప్పి కారణంతో విద్యార్థిని ఆస్పత్రికి తీసుకొచ్చారని వైద్యులు తెలిపారు. విద్యార్థి సురజిత్ ప్రేమ్ మృతితో స్కూల్ ఎదుట తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఈ ఘటన బయటకు రావడంతో పాఠశాల గేటుకు తాళం వేసి యాజమాన్యం పరారైంది. విద్యార్థి సురజిత్ ప్రేమ్‌ది హనుమకొండ గుండ్లసింగారం. కాగా, సెప్టెంబర్‌లో ఇదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి జయంత్ వర్ధన్ మృతిచెందాడు. ఈ క్రమంలో పాఠశాల దగ్గరకు చనిపోయిన జయంత్ వర్ధన్ తల్లిదండ్రులు చేరుకుని ఆందోళన చేపట్టారు. తమ చిన్నారులని ఈ పాఠశాల యాజమాన్యం దారుణంగా పొట్టన పెట్టుకుందని మృతుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో స్కూల్ ఎదుట తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక్కసారిగా ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయం హనుమకొండ ఏసీపీ నర్సింగరావుకి తెలియడంతో వెంటనే పాఠశాల దగ్గరికి చేరుకున్నారు. బంధువులతో ఏసీపీ నర్సింగరావు మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో స్కూల్ దగ్గర ఉన్న వారిని పక్కకు పంపిస్తున్నారు పోలీసులు. విద్యార్థులు బంధువులతో మాట్లాడి సర్ది చెప్పేందుకు ఏసీపీ ప్రయత్నించారు. విద్యార్థుల కుటుంబాలకి న్యాయం చేస్తామని ఏసీపీ నర్సింగరావు హామీ ఇచ్చారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు నిందితుడు మృతి

– కోర్టుకు తరలిస్తుండగా చెరువులో దూకిన వైనం...



తుని, కాకినాడ జిల్లా: :కాకినాడ జిల్లా తునిలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు తాటిక నారాయణరావు (62) మృతిచెందాడు. తుని పట్టణ శివారులోని కోమటిచెరువులో నారాయణరావు మృతదేహం గురువారం ఉదయం లభ్యమైంది. మనవరాలి వయసున్న బాలికను గురుకుల పాఠశాల నుంచి తీసుకువెళ్లి అత్యాచారానికి ఒడిగట్టిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. – కోర్టుకు తరలింపు, నిందితుడి మృతి...నిందితుడిని తుని గ్రామీణ పోలీస్‌స్టేషన్ నుంచి బుధవారం అర్ధరాత్రి కోర్టుకు తరలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బహిర్భూమికి వెళ్తానని నారాయణరావు కోరడంతో, పోలీసులు తమ వాహనాన్ని తుని పట్టణ శివారులోని కోమటిచెరువు పక్కన ఆపారు. అనంతరం నిందితుడు అకస్మాత్తుగా చెరువులోకి దూకినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సాయంతో రాత్రి నుంచి గాలింపు చేపట్టగా, గురువారం ఉదయం మృతదేహం లభ్యమైంది. నారాయణరావు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన కుటుంబసభ్యులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వారిని పక్కకు తప్పించి అంబులెన్స్ ముందుకు వెళ్లేలా చేశారు. తుని కొండవారిపేటకు చెందిన తాటిక నారాయణరావు (62), గురుకుల పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికకు తినుబండారాలు కొనిపెట్టి, మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. బాలికకు తాను తాతనంటూ సిబ్బందిని నమ్మించి, ఆరోగ్యం బాగాలేదనే నెపంతో మంగళవారం ఆమెను బయటకు తీసుకువెళ్లాడు. తొండంగి సమీపంలోని ఓ తోట వద్ద బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనను చూసిన ఓ స్థానికుడు నిలదీయగా, నారాయణరావు బెదిరించి అక్కడి నుంచి పారిపోయాడు. స్థానికుడు ఈ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో నారాయణరావు అకృత్యం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు నిందితుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నారాయణరావు ఇప్పటికే పలుమార్లు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు గతంలో తుని టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా వ్యవహరించగా, ప్రస్తుతం ఆయనకు పార్టీలో ఎలాంటి పదవీ లేదు. ఈ ఘటనపై బుధవారం దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఆందోళనకు దిగారు.



## ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**-ప్రతి రైతు తప్పనిసరిగా సిసిఐ నిబంధనలు పాటించాలి...**
**-ప్రత్తి రైతు కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేయాలి...**
**-మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా లాగిన్ అవ్వాలి...**
**-సీసీఐ వద్ద ఎంఎస్పి క్రింద ప్రత్తి అమ్మకానికి స్లాట్ బుక్ చేసుకోవాలి...**

**బూర్గంపాడు,మనవార్త :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో అనుశ్రీ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం, రైతుకు ఒక భరోసా కల్పిస్తుందని అన్నారు. రైతులు పండించిన పంట దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ప్రత్తి అమ్మడానికి రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్తి పంట నమోదుతో పాటు ప్రత్తి రైతుల ప్రయోజనాల కోసం అందరూ కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సిసిఐ వారు అభ్యర్థిస్తున్నారు. అదేవిధంగా కపాస్ కిసాన్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని ప్రత్తిలో తేమశాతం 8 శాతం నుండి 12 శాతం వరకు మించకుండా తగు జాగ్రత్తలు పాటించి సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని తెలుపుతూ 2025-26 సంవత్సరం లో ప్రత్తి పంటకు ప్రకటించబడిన కనీస మద్దతు ధర 8110/- పొందాలంటే రైతు, సిసిఐ కి నేరుగా ప్రత్తి విక్రయించి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ వల్ల వ్యక్తి కాదు సమాజమే నాశనం : డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**-డ్రగ్స్ విక్రయం, రవాణా, సేవిస్తే కఠిన శిక్షలు సీఐ వెంకటేశ్వర్లు...**
**-డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి ఎస్సై రమాదేవి...**
**-ప్రతి కుటుంబం నుంచే అవగాహన మొదలవ్వాలి ఎమ్మార్వో కృష్ణప్రసాద్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 23 (మనవార్త ప్రతినిధి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు



డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు "చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం" పేరుతో అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. బుధవారం సుజాతనగర్ సెంటర్లో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ "డ్రగ్స్ వల్ల వ్యక్తి జీవితం మాత్రమే కాదు, కుటుంబం, సమాజం కూడా నాశనమవుతుంది. యువత డ్రగ్స్ అనే విషపు గుంతలో పడిపోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కచ్చితమైన పర్యవేక్షణ చేయాలి" అని సూచించారు. చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "డ్రగ్స్ విక్రయం, రవాణా, కలిగి ఉండటం, సేవించడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరం. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.



సుజాతనగర్ ఎస్సై ఎం. రమాదేవి మాట్లాడుతూ "డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "డ్రగ్స్ వ్యసనం వల్ల దేశ భవిష్యత్తు అయిన యువత దారితప్పుతుంది. ప్రతి కుటుంబం నుంచే అవగాహన ప్రారంభమైతేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం, ధన్వంతరి కాలేజ్, శ్రీ కాలేజ్, సుజాతనగర్ హైస్కూల్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు కలిపి దాదాపు 700 మంది పాల్గొన్నారు. అధికారులు తెలిపారు ఈ నెల 15వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు "చైతన్యం" కార్యక్రమం జిల్లాలో ప్రతిరోజు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలతో కొనసాగనుంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...

**చిన్న శంకరంపేట అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని




ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. చిన్న శంకరంపేట మండలం కోరివిపల్లి గ్రామంలో జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మెదక్ నియోజకవర్గం తో పాటు చిన్న శంకరంపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు, సేవా సంక్షేమ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సీఈఓ బాలకృష్ణయ్య, నాయకులు యాదవరావు, పుల్లారావు, రాజు రెడ్డి, మనోజ్ కుమార్, తీగుల్ల బిక్షపతి, రామచంద్రం, ఉదయ్ కుమార్, చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం..

**-గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందించడమే నా లక్ష్యం...**
**-లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్...**

**నిజాంపేట అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి)**మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక





వంజరి సంఘం కమ్యూనిటీ హాల్లో లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మీనాక్షి లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ స్వయంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎక్కువగా ఉంటారని కార్పొరేట్ వైద్యం చేసుకోలేక ఇబ్బందులు పడతారని వారికి సేవ చేయడమే లక్ష్యంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, నిజాంపేట మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరాలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొన్ని నెలలుగా వెలగని లైట్ -పట్టించుకోని అధికారులు

**-గ్రామ యువకుల ఆగ్రహం...**

**కోరుట్ల, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి):**జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో లోని దేశ రాజ్యాంగ



నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కనీస లైటింగ్ సదుపాయం లేకపోవడంపై వెల్లుల్ల గ్రామానికి చెందిన యువకులు నల్ల భూమేష్, సంటి దివాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర లైట్ పనిచేయకుండా సుమారు కొన్ని నెలలు అవుతున్నా, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం కానీ, పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని భూమేష్ దివాకర్ మండిపడ్డారు. భూమేష్, దివాకర్ ఆరోపణలు ఇవే "మనం నిత్యం పూజించే, ఆదర్శంగా తీసుకునే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దశాబ్దాలుగా మన గ్రామంలో ఉంది. కానీ, గత కొన్ని నెలల నుంచి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లైట్ పూర్తిగా పాడైపోయింది. రాత్రివేళ విగ్రహం మొత్తం చీకటిమయంగా మారిపోతోంది," అని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మరియు ప్రభుత్వ యంత్రాంగం కేవలం పట్టించుకోని వైఖరి ప్రదర్శిస్తున్నారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. "ఒక మహనీయుడి విగ్రహానికి కనీసం వెలుగు కూడా అందించలేని దుస్థితిలో స్థానిక యంత్రాంగం ఉంది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ఆయన ఆదర్శాలను అవమానించినట్టే," అని ఆయన అన్నారు. లైటింగ్ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా మారుతుందని, దీంతో భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. విగ్రహానికి మరియు పరిసర ప్రాంతాలకు వెంటనే లైటింగ్ సౌకర్యం కల్పించాలని, లేని పక్షంలో తాము గ్రామస్తులు, యువకులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని వారు హెచ్చరించారు. భూమేష్, దివాకర్ చేసిన ఈ ఆరోపణలపై స్థానిక అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి. విగ్రహానికి త్వరగా వెలుగులు నింపాలని గ్రామ ప్రజలు, యువకులు కోరుకుంటున్నారు.

## మెట్ పల్లి డంపింగ్ యార్డ్‌లో బయో మైనింగ్ పనులు పరిశీలించిన కమిషనర్ మోహన్



**కోరుట్ల, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి):** మెట్ పల్లి పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న బయో మైనింగ్ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం వ్యర్థాలలో 15 శాతాన్ని రీసైకిల్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ వ్యర్థాలలోనుంచి ప్లాస్టిక్‌ను వేరు చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపుతున్నామని, మిగిలిన భాగం ఎరువుగా మారి నర్సరీలోని మొక్కలకు వినియోగిస్తున్నట్టు వివరించారు. కమిషనర్ మోహన్ వేంపేట రోడ్డులో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. వర్షాల కారణంగా పట్టణంలో మురికికాలువల వద్ద గడ్డి, పిచ్చి మొక్కలు విస్తరించిన నేపథ్యంలో వాటిని తొలగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఇ. నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, బయో మైనింగ్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**కోరుట్ల, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి):** మెట్ పల్లి వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 139 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల 90 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు గురువారం అందజేశారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎంఆర్ నిధులు ఆర్థిక అండగా నిలుస్తున్నాయని నర్సింగరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వినతిపత్రం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 23 (మనవార్త ప్రతినిధి):** లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ధ్వంసమైన రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు, కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల ప్రకారం లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు రహదారుల దుస్థితిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి, హేమచంద్రపురం గ్రామాల్లో పాడైపోయిన రహదారులపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల తీవ్రంగా విమర్శించారు. మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "హేమచంద్రపురం గ్రామంలో రహదారులు గుంతలమయమై ప్రమాదకరంగా మారాయి. వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, రాజవరపు మురళి, శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, గోనె సురేష్, బద్రు, అజ్మీర బాలు, కల్లు గడ్డ సురేష్, తరాల దాము, తరాల మహేష్, జక్కుల శ్రీను, తరాల మల్లేష్, జల్లారపు ప్రవీణ్, సంగెం నాగేందర్ బాబు, నరాల నరేష్, బోసు శివ, సాగంటి రవి, మాలోత్ చిన్న నాయక్, తంబాల శీను తదితరులు పాల్గొన్నారు.


## ఇల్లంతకుంట మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

**-ఎమ్మెల్యే ఆదేశాలపై ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగంధుల ప్రసాద్...**



**ఇల్లంతకుంట,అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగంధుల ప్రసాద్ [illegible] గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎలగంధుల ప్రసాద్ మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. ఈ ఏడాది ఏ-గ్రేడ్ రకం క్వింటా ధర రూ. 2,389, సాధారణ రకం రూ. 2,369గా ప్రభుత్వం నిర్ణయించింది.రైతులు వర్షాల సాకుతో దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి..అని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం లత మంగేశ్వర్ మాజీ ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి,కాంగ్రెస్ నాయకులు తాట్ల వీరేష్,రజినీకాంత్,నర్సింగం,కరుణ,ఎలుక అనిల్,ఆంజనేయులు,తిరుపతి,తిలక్,ఐకేపీ సిబ్బంది,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు వాడుకున్న పంచాయతీ సెక్రటరీ అరెస్ట్...




**-విచారణలో బహిర్గతమైన జీతాల దుర్వినియోగం...**
**-మాజీ సెక్రటరీ ముక్తార్ అహ్మద్ రిమాండ్...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ అనే అతను. మల్టీపర్పస్ వర్కర్ల జీతాలను తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం 2025 జనవరి నుండి మే వరకు పంచాయతీలో పనిచేసిన ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణలో సెక్రటరీ ముక్తార్ అహ్మద్ రూ. 1,42,000 (లక్ష నలభైరెండు వేల). మొత్తాన్ని ఐదు చెక్కుల ద్వారా స్వయంగా డ్రా చేసుకుని తన అవసరాలకు వినియోగించినట్లు తేలింది. మండల పంచాయతీ అధికారి మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు అనంతరం నిందితుడైన ముక్తార్ అహ్మద్‌ను అరెస్టు చేసి గురువారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు...

**-అమరవీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం ఎస్ఐ నారాయణ గౌడ్...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి సీసీ కెమెరాలు వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు సైబర్ నేరాల వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల మల్ల కలిగే అనర్థాలు, అదేవిధంగా డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ల గురించి కూడా అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన తెలిపారు విద్యార్థి దశలోనే పెద్దలను గౌరవించే విధంగా సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని చెడు మార్గం వైపు చూడకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, తల్లిదండ్రులను పూజించండి పెద్దలను గౌరవించండి అనే విధంగా విద్యార్థులు నడుచుకోవాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు ఆపత్కాలంలో డయల్ 100 కు సమాచారం అందివ్వాలని, సైబర్ నేరాల వల్ల పడకుండా జాగ్రత్తగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగితే ఆ కుటుంబం అవుతుందని, సెల్ఫోన్ ద్వారా పరిచయమైన వ్యక్తులను నమ్మి మోసపోవద్దని అనవసరమైన లింకులను ఓపెన్ చేయకూడదని వారు విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్, తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీధర్ గౌడ్, రాజశేఖర్, శివరాజ్ గౌడ్, ప్రవీణ్, మహేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు




## శేరిపల్లిలో ఆటల పోటీలు నిర్వహించిన పోలీసులు...


**నార్సింగి అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా వాలీబాల్ పోటీలను నార్సింగి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సృజన ప్రారంభించారు, ప్రధానోపాధ్యాయులు తిరుపతి ,ASI, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్లు, పాఠశాల ఉపాధ్యాయులు జగన్నాథం, యాదగిరి, లింగం, రాజు, కన్వర్ కుమార్, వేణుగోపాల్ లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో 6నుండి 10వ తరగతి జూనియర్ & సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, కబడ్డీ, రన్నింగ్ ఆటల పోటీలు నిర్వహించిన అనంతరం గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులను ఎస్సై సృజన అందజేశారు,



## 17వ రోజుకు చేరుకున్న అపోలో కార్మికుల సమ్మె

**-మద్దతు పలికిన పబ్లిక్ సెక్టార్ మీడియా ఇన్చార్జ్ రాజ్ కుమార్...**

**చేగుంట అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి )** స్థానికంగా విధులు నిర్వహిస్తూ పర్మినెంట్ అయిన కార్మికులను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా బదిలీ చేయడం సరికాదని అపోలో ట్యూబ్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆలిండియా పబ్లిక్ సెక్టార్ మీడియా ఇంచార్జ్ సుతారి రాజకుమార్ అన్నారు, చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో ట్యూబ్స్ పరిశ్రమ కార్మికులు చేపట్టిన సమ్మె నేటికీ 17 రోజులకు చేరుకుంది, 17 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను యాజమాన్యం తెలుసుకోకుండా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేయడని అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని సమ్మె బాట పట్టిన కార్మికులకు ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ మీడియా ఇన్చార్జి సుతార్ రాజ్ కుమార్, బిహెచ్ఇఎల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి దుబ్బాక బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ చిలుక మర్రి గోవింద్, ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గణేష్ రవికుమార్, నార్సింగ్ మండల బిజెపి అధ్యక్షులు శేఖర్, కార్మికులకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా బదిలీలకు పాల్పడ్డ అపోలో ట్యూబ్స్ పరిశ్రమ యాజమాన్యం వెంటనే కార్మికుల న్యాయమైన డిమాండ్ల నెరవేర్చాలని అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు, స్థానికంగా పర్మినెంట్గా ఉద్యోగాలు చేస్తున్నటువంటి కార్మికులను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయడం కంపెనీ యాజమాన్యం విరమించుకోవాలని, ఇతర రాష్ట్రాలకు 10లైన కార్మికులు తమ కుటుంబాన్ని పోషించుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, కార్మికులను బదిలీ చేయాలనే ఆలోచన కుటిలమైన ఆలోచనను వెంటనే విరమించుకోవాలని, శాంతియుతంగా పోరాడినప్పుడే కార్మికుల సమస్యలను నెరవేర్చాలని, కార్మికులు ఆవేశానికి గురైతే కంపెనీకి మరింత నష్టం జరుగుతుందని న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో పరిశ్రమ మజ్దూర్ సంఘ జనరల్ సెక్రటరీ కుల్లా నర్సింలు, కోశాధికారి కుంట రాజ్ కుమార్ మిరుదొడ్డి కుమార్ చవాన్ సురేష్ నందాల శ్రీనివాస్, పెద్ద కృష్ణ, సునీల్ పాస్వాన్, అపోలో పరిశ్రమ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన సమత సైనిక్ దళ్ నాయకులు

**కోరుట్ల, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని తెలంగాణ రాష్ట్ర సమత సైనిక్ దళ్ అధ్యక్షులు బత్తుల నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రివర్యుడిని కోరుట్ల నియోజకవర్గానికి చెందిన మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల భరత్, ఎన్నం రమేష్, శివ కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, అలాగే సమస్యలపై మంత్రివర్యుడితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్యుడు నాయకులతో సౌహార్దపూర్వకంగా మాట్లాడి విభిన్న అంశాలపై చర్చించారు.



## నందిగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్ శ్రీనివాస్...



**నిజాంపేట అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గురువారం రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని దళాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ జ్యోతి,ఏఈఓ రమ్య, కాంగ్రెస్ నాయకులుహృషికేష్ యాదవ్,చందు,లింగ స్వామి, సిద్దరాములు,మల్లారెడ్డి, నాగులు,వినోద్,బాబు,నాగరాజ్,బాజా రాజు,శ్యాం రెడ్డి , యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ నరసింహారావు 101వ జయంతి వేడుకలు



**మునగాల అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి)** మునగాల మండలం రేపాల గ్రామంలోని గ్రంథాలయంలో కేఎల్ నరసింహారావు 101 వ జయంతిని రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి,కేఎల్ మెమోరియల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్షులు మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ..కే ఎల్ నరసింహారావు గ్రామ వెలుగు నాట్యమండలి కొరకు అహర్నిశలు పనిచేశారని, ఈరోజు రేపాలకి ఇంత పేరు, గుర్తింపు వచ్చిందని అంటే వారి వల్లనే వారు రేపాల పరగనాకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా పేరు ప్రఖ్యాతలు ఉన్నవారు వారికి ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు గ్రామ వెలుగు నాట్యమండలి మాజీ అధ్యక్షుడు పొనుగోటి రంగా మాట్లాడుతూ.. కె.ఎల్ నరసింహారావు 1946లో గ్రామ వెలుగు నాట్యమండలి స్థాపించినారు ఆనాటి నుండి ఈనాటి వరకు రేపాల గ్రామంలో ఇంటికి ఒక కళాకారులు ఏర్పడినారు వారు రేపాలకు మొట్టమొదటిసారిగా కరెంటును తీసుకొచ్చినారు ఒక్క తెలంగాణలే కాకుండా ఆంధ్రప్రదేశ్ లో కూడా వారికి చాలా ఆదరణ ఉన్నది వారు రాసిన నాటికలు నాటకాలు ప్రభుత్వం తీసుకొని వాటిని ప్రచురించటం జరిగింది తెలుగు విశ్వవిద్యాలయంలో వారి రచనలను భద్రపరిచినారు.తెలంగాణ తొలి మాండలిక భాషలో వారు మొట్టమొదటిగా నాటకాలు రాసినారు వారు దూరదర్శన్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసినారు వారు చేసిన సేవలు ఈ గ్రామానికి మరవలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలుగు నాట్యమండలి ప్రధాన కార్యదర్శి సారిక పెద్దరామయ్య, కెల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పందిరి పుల్లారెడ్డి, కళాకారులు సారిక పెద్ద లింగయ్య, గవిని కోటయ్య, గవిని పెద్ద లక్ష్మీనరసింహం, పల్లి ఆదిరెడ్డి, కుంటి గొర్ల వెంకటేశ్వర్లు, గండు హనుమంతు, బెజవాడ సీతారాములు, బత్తుల నరసయ్య, పల్లి జానారెడ్డి, బెజవాడ కృష్ణయ్య, చిట్యాల రమేష్, రావు జానకమ్మ, బెజవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం జంగారయి సొసైటీ పరిధిలోని అంబాజీపేట, జంగారాయి, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోల కేంద్రాలలోనే తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని వారు తెలిపారు, ఏ గ్రేడ్ రకానికి 2389, బి గ్రేడ్ రకానికి 2369, రూపాయలు క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు, మా సంఖ్యలో జరిగిన సంఘటననికి సంబంధించిన బోనస్ డబ్బులు ఇంకా రాలేవని వాటిని ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, వాయిస్ ఛైర్మెన్ కృష్ణా గౌడ్, సీఈవో బాలకృష్ణయ్య, తోపాటు డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం,వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రదీప్

**-వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ, గోపూజ,సిమెంట్ బెంచీలు వితరణ...**

**గజ్వేల్ అక్టోబర్ 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇరుకుళ్ళ ప్రదీప్ అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప గోశాలలో గోవులకు పూజ చేసి దాన సమర్పించి మొక్కలు నాటారు అనంతరం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, సహస్ర దీపాల అలంకరణ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేసి సిమెంట్ బెంచీలు వితరణ కార్యక్రమం నిర్వహించి, అనంతరం, గంగిశెట్టి నాగమణి వెంకటేష్ జన్మదినం పురస్కరించుకుని అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రదీప్, ట్రెజరర్ వనజ, డిస్టిక్ వైస్ గవర్నర్ కృష్ణమూర్తి, రీజియన్ చైర్మన్ శశాంక్, జోన్ చైర్మన్ హరి కిరణ్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని, వాసవి క్లబ్ విజిట్ లో భాగంగా, ఇక్కడికి రావడం జరిగిందని, వాసవి క్లబ్ సభ్యులు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, క్లబ్ సభ్యులను అభినందిస్తూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతపరచాలని కోరారు, అనంతరం నాచారం దేవస్థానం డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వాసవి క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వాసవి క్లబ్ అఫీషియల్ విజిట్ లో భాగంగా ఇక్కడికి వచ్చిన వాసవి క్లబ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, మర్యాల శ్రీనివాస్, కాశీనాథ్, గంగిశెట్టి వెంకటేశం నాగమణి, జగ్గయ్యగారి లత, కొమరవెల్లి సరిత,సిరిపురం చంద్రకళ, కైలాస ప్రశాంత్, సిద్ది రామచంద్రం,ఉమేష్, సిరిపురం సత్యనారాయణ,రమేష్,నితీష్, రాము, దీపక్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు




## పత్తి కొనుగోలు పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా చిట్కుల శివారెడ్డి



**గజ్వేల్ అక్టోబర్ 23 మన వార్త ప్రతినిధి** సీసీఐ కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ పత్తి కోనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్కుల శివారెడ్డి నియామకం అయ్యారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీలు వేసింది. స్థానిక పర్యవేక్షణ కమిటీ లో మండలంలోని తహసీల్దార్, వ్యవసాయ అధికారి,మార్కెట్ కమిటీ సెక్రటరీ, సీఐ, సీసీఐ కేంద్రం అధికారుల లతో పాటు అక్కడి మార్కెట్ యార్డు పరిధిలోని ఓ రైతుకు అవకాశం కల్పించారు. అందులో భాగంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో బెజుగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డికి సభ్యుడిగా అవకాశం కల్పించారు. ఈ కమిటీ పిడిచెడ్ గ్రామ సమీపంలోని ఈశ్వరసాయి కాటన్ ఇండస్ట్రీ, బయ్యారం సమీపంలోని సాయి బాలాజీ కాటన్ ఇండస్ట్రీ, గజ్వేల్ మార్కెట్ యార్డులని వాసవి కాటన్ ఇండస్ట్రీల్లో పత్తి కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నది. ఈ సందర్భంగా పత్తి కొనుగోలు పర్యవేక్షణ కమిటీలో తనకు సభ్యుడిగా అవకాశం కల్పించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డిలకు చిట్కుల శివారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షాబాద్ మండలంలో నూతన కులసంఘాల జే.ఏ.సి మండల కమిటీ ఎన్నిక



**షాబాద్ అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి)** షాబాద్ మండల కుల సంఘాల జేఏసీ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ముఖ్యఅతిథిగా పాల్గొన్న బర్క కృష్ణ బీసీ సేన జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరూ ఏకమై రాజ్యాధికార దిశగా కదలాలని పిలుపునిచ్చారు కుల సంఘాల జేఏసీ మండల అధ్యక్షుడిగా మళ్లీ వెంకటేష్ ఉపాధ్యక్షులుగా మిద్దెల రామచంద్ర యాదవ్ గడిల విఠలయ్య ప్రధాన కార్యదర్శిగా పెంద్యాల రామచందర్ కార్యదర్శిగా ఎండి ఇక్బాల్ మాదూరి రవీందర్ చారి కార్యక్రమంలో జన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మలగళ్ల మల్లేష్ గౌతమ్ ప్రజా సంఘాల నాయకులు జగ్గంపేట ఆంజనేయులు బీసీ సేన షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి మైనారిటీ నాయకులు అబ్బాస్ రమేష్ దామర్లపల్లి మల్లేష్ మాజీ ఎంపిటిసి మల్లేష్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ హనుమంతు అంజి శేఖర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుంది

**మునగాల అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి)**విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు. గురువారం మునగాల మండలం మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 7 వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠాలు చదివించగా,వారు సరిగ్గా చదవకపోవటంతో పాటు, హెూవ్ వర్క్,నోట్ బుక్స్ సరిగ్గా లేకపోవటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఫలితాలు,ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని చరవాణి ద్వారా డి ఈ ఓ అశోక్ ని ఆదేశించారు. విద్యార్థులకు మాతృ భాషైనా తెలుగులో రాయటం,చదవటంలో సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు తెలుగు,ఇంగ్లీష్ ఒక పేజీ రాయాలని, రెండు పేజీలు చదవాలని మరలా రెండు నెలల తర్వాత ఈ పాఠశాలకు వస్తానని, అప్పటిలోగా ప్రతి ఒక్కరు తెలుగు,ఇంగ్లీష్ సబ్జెక్ట్ లలో పట్టు సాధించాలని అన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, అంకెలు చదివించారు. పేరు, తల్లిదండ్రుల పేరు,ఊరు, మండలం పేర్లు అడిగి తెలుసుకొని పిల్లలు చాలా హుషారుగా ఉన్నారని కితాబునిచ్చారు. ప్రతి రోజు ఇంటి వద్ద రెండు గంటలు పాటు చదువుకోవాలని పిల్లలకు సూచించారు. అంగన్వాడీ పిల్లలతో ముచ్చటించారు అలాగే మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు. భాలింతలు,గర్భిణీ లు,హై రిస్క్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు మురళి కృష్ణ, మణెమ్మ, అంగన్వాడీ టీచర్లు అనిత,సదాలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్రాక్టర్ పట్టివేత....




**-ట్రాక్టర్ సీజ్,డ్రైవర్,యజమాని రిమాండ్...**

**-ఎస్సై సిరిసిల్ల అశోక్...**

**ఇల్లంతకుంట అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామ శివారులో బిక్కవాగు లో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. వివరాల ప్రకారం పోత్తూరు గ్రామ శివారులో బిక్కవాగు లో నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పక్కా సమాచారంతో గురువారం ఉదయం ఎస్సై సిరిసిల్ల అశోక్ పోలీస్ సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ నక్క రజనీకాంత్,ట్రాక్టర్ యజమాని ఆకుల తిరుపతి అను ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.


## మహిళలు ఆర్థిక స్వతంత్రం సాధించాలి...

**-తాహశిల్దార్ రాళ్లబండి రాంబాబు...**

**మధిర,అక్టోబర్ 23(మన వార్త):**మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాలని తహశిల్దార్ రాళ్ల బండి రాంబాబు సూచించారు. గురువారం తాహశిల్దార్ కార్యాలయంలో ప్రాంగణంలో కొరకోప్పు నాగమణికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరైన జిరాక్స్ షాపును తాహశిల్దార్ రాంబాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ రాంబాబు మాట్లాడుతూ,మహిళలు వ్యాపార రంగాల్లో అభివృద్ధిని సాధించాలన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం శక్తివంతమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించేలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేసిందని తెలిపారు. ఒక జిరాక్స్ మిషనే కాకుండా, క్యాంటీన్,పౌల్ట్రీ, డైరీ, సౌర విద్యుత్తు తదితర రంగాల్లో మహిళలకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం సత్యనారాయణ రాజు,మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు,దుంప వెంకటేశ్వర రెడ్డి,ఐకెపి సిసీలు రమాదేవి,పుల్లయ్య, మురళి,శ్రీనివాసరావు, కోటేశ్వరరావు,భారతి, ఈసిఓ శ్రీనివాసరావు, గ్రామ దీపికలు దారెల్లి రమాదేవి, మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టె విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నివారణపై విద్యార్థుల రైటింగ్ పోటీ...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 23 (మన వార్త ప్రతినిధి):**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్ ఆదేశాల మేరకు, స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ద్వారా గురువారం ఇల్లంతకుంట మండలంలోని వాణి నికేతన్ హై స్కూల్,కేరళ మోడల్ స్కూల్,జిల్లా పరిషత్ పాఠశాల,మోడల్ స్కూల్ రహీంఖాన్‌పేటల్లో విద్యార్థుల కోసం డ్రగ్స్ నివారణపై రైటింగ్ పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో,పోలీస్ పాత్ర,డ్రగ్స్ దూరంగా ఉండటం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను విద్యార్థులు రాత ద్వారా వ్యక్తపరిచారు. మొదటి మరియు రెండవ బహుమతి విజేతలకు జిల్లా స్థాయిలో ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు అందజేయబడతాయని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## మధిర పరిసర ప్రాంతం కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాలగా ఆదుకోవాలి...



**-సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య...**

**మధిర, అక్టోబర్ 23( మన వార్త)** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను గోపవరం,కొత్త గోపవరం గ్రామలలో పత్తి,మిర్చి, వారి పంట పొలాలను సిపిఎం పార్టీబృందం పరిశీలించారు. సీపీయం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ గతంలో నీటి కొరతతో, ఇప్పుడు ఆకల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే ఏ పంటకు ఈ అకాల వర్షాల వల్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని, ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం కింద ఇవ్వాలని గతంలో కొనుగోలు చేసిన ఒడ్లు బోనస్ ఇంకా పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ బోనస్ ని రైతు ఖాతాలో వేయాలన్నారు. అకాల వర్షాలు అతివృష్టి కారణంగా రైతు పండించే అన్ని రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే మధిర నియోజకవర్గన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, మెడ గాని తిరుపతిరావు, మందడపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల మనుమరాలు పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23( మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు మనుమరాలు పుష్పాలంకరణవేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిపిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి,కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు(రిటైర్డ్ అడిక్),చింతలపూడి రాజశేఖర్,నాగేందర్ త్రివేది,కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి,కే.కే,వాసు,నాగేశ్వరరావు,దినేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**రామాయంపేట అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి)**రామయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు లు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ లు మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకులే నిజమైన ప్రజా నాయకులని, ప్రజల కోసం పరితపించే వ్యక్తులే ప్రజల్లో ఉంటూ ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడే మనిషికి తృప్తి ఉంటుందని అలాంటి వ్యక్తి ప్రజల ప్రశంసలను అందుకుంటు నిత్యం ప్రజాదారణ పొందుతున్న వ్యక్తి మహేందర్ రెడ్డి అని వారన్నారు, యువత సేవాభావంతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు జన్మదినోత్సవం సందర్భంగా శాలువాలతో సన్మానించినందుకు బండారు మహేందర్రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు, స్థానిక నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుండు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దామరచెరువు మాజీ సర్పంచ్ శివప్రసాద్, అల్లాడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

## నేరరహిత సమాజం వైపు పోలీస్ కళాబృందం ఇబ్రహీంపట్నంలో అవగాహన కార్యక్రమం



**కోరుట్ల, అక్టోబర్ 23 (మన వార్త):** పోలీస్ అమరవీరుల మాస ఉత్సవాల భాగంగా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై అనిల్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జగిత్యాల పోలీస్ కళాబృందం జానపద రూపకంలో అవగాహన సందేశాలు అందించింది. సైబర్ నేరాలు, మహిళల అక్రమ రవాణా, డ్రగ్స్ వ్యసనం, సామాజిక నేరాల వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు చైతన్యపరిచారు. విద్యార్థులు, యువత ఈ కార్యక్రమానికి విశేషంగాస్పం దించారు. నేరరహిత సమాజ నిర్మాణం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సహకారంతోనే అది సాధ్యమని కళాబృంద సభ్యులు స్పష్టం చేశారు. స్థానిక ఎస్సై అనిల్ మాట్లాడుతూ, ఈ తరహా కార్యక్రమాలు యువతలో చట్టపరమైన అవగాహన పెంచడానికి దోహదపడతాయని అన్నారు.

## లక్ష్మీ నారసింహుడిని దర్శించుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు...

**-మొన్న తిరుపతి నేడు యాదాద్రి దేవాలయాలు దర్శించుకున్నాం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం రోజున ఉదయం దర్శించుకున్నారు. కవితకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి..సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాలు గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. రాజకీయాలు మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తామని... అందులో ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదని..ఆయా పార్టీలతో ప్రజలకు మేలు జరగాలని సూచించారు కవిత. తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. ఎల్లుండి నుంచి 4 నెలల పాటు 'జనం బాట' కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసు కుంటానని వెల్లడించారు. 'జనం బాట' కార్యక్రమానికి లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సుల కోసమే తాను ఇక్కడకి వచ్చానని చెప్పుకొచ్చారు. మొన్న తిరుపతి , ఇప్పుడు యాదాద్రి దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి దేవుడు తనకు ఇవ్వాలనే దైవ దర్శనం చేసుకుంటున్నానని వివరించారు కవిత. ఈ నెల 25 వ తేదీన తమ సొంతూరు నిజామాబాద్ నుంచి 'జనం బాట' కార్యక్రమం ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం 33జిల్లాల్లో 4 నెలలు పాటు జరుగుతుందని వివరించారు. తాను ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఉంటానని..అక్కడి సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు. మేధావులు , విద్యా వంతులు , రైతులు , యువత , మహిళలు ఇలా అన్ని వర్గాలను కలుస్తానని వెల్లడించారు. ప్రజా సమస్యలను ఏవిధంగా పరిష్కారం చేయాలనే విషయంపై దృష్టి పెడతానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిని చక్కగా పునర్నిర్మించారని ఉద్ఘాటించారు కవిత. యాదాద్రి గుడి ప్రాశస్థాన్ని కాపాడే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు. తాను ఇవాళ యాదాద్రి ఆలయానికి వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్‌లను చూశానని...అలాకాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్‌లు , చిత్రపటలే ఇక్కడ ఉండేలా చూడాలని కోరారు. మళ్లీ యాదాద్రికి తాను వస్తానని..అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తెలంగాణ జాగృతి ఎన్జీవోగా ఆవిర్భవించి 19 ఏళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు , రాజకీయ సమీకరణాల గురించి తాను మాట్లాడానని పేర్కొన్నారు.




## వాసాలమర్రి గ్రామంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

**–హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య కలిసి మార్నింగ్ వాక్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న ఆకుల ఆగవ్వ ఇంటిని నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి గృహప్రవేశం చేసు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆగవ్వ మాట్లాడుతూ గత ప్రభుత్వం వచ్చి అన్ని హామీలు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాకు ఇళ్లు మంజూరు చేశారు. మా ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య ఇళ్లు నిర్మాణం ప్రారంభించడానికి 1 లక్ష రూపాయలు సహాయం చేశారని తెలిపారు. అధికారులు రోజు వచ్చి ఇంటి నాణ్యత నిర్మాణ పనులను పరిశీలిస్తూ దగ్గర ఉండి కట్టిస్తున్నారని సంతోషం వ్యక్తంచేసిన ఆకుల ఆగవ్వ. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కేంద్రాలు తెరిచారు కొనుగోలు మరిచారు



**నార్సింగి అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**
బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నార్సింగి మండల శాఖ మరియు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం తూతు మంత్రంగా స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించి ఎటువంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు, త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రారంభించాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని, రైతులకు అన్ని మౌలిక వస్తువులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిమండల శాఖ అధ్యక్షులు శిర్ల చంద్ర శేఖర్, కిసాన్ మొర్చా జిల్లా ఉపాధ్యక్షులు యేన్నం లింగరెడ్డి, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు సందనా కిష్టయ్య, రమేష్, నరేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## ఐ కే పి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**–రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలి..**
**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఐ కే పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ రోజు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని. అన్ని కుప్పలను తేమ శాతన్ని చెక్ చేస్తున్నారా. తేమ శాతం వచ్చిన వాటిని వెంటనే తూకం వేసి లారీ లోడ్ చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని ఆలస్యం చేయొద్దని అన్నారు. కొనుగోలు కేంద్రలలో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రంలో కరెంటు సదుపాయం లేదని కరెంట్ సౌకర్యం కల్పించాలని , రైతులు కోరడంతో వెంటనే సంబంధిత కరెంటు ఎస్ ఈ కి ఫోన్ చేసి సాయంత్రం లోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు ఎవ్వరు కూడా బయట దళారులను నమ్మి ధాన్యం విక్రయించవద్దని. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## డివైడర్ పై వేపుగా పెరిగిన చెట్లను తొలగించండి



**చిన్న శంకరంపేటఅక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఓ ఫంక్షన్ హాల్ వరకు డివైడర్ పై ఉన్న చెట్లు వేపుగా పెరగడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది, దీంతో తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి, డివైడర్ పై చెట్లు పెరగడంతో యూటర్న్ తీసుకునే సమయంలో వాహనాలు కనిపించడం లేదని దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ఆ చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## మధ్యాన్న భోజన పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**–విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి...**
**–పాఠశాలకు ఉపాధ్యాయుల హాజరుపై ఆరా తీసిన కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ లో పరిశీలించిన జిల్లా కలెక్టర్. మెనూ ప్రకారం ఈ రోజు విద్యార్థులకు వండిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ విధులకు హాజరు అవుతున్నారా..అని ఆరా తీశారు. పదో తరగతి చదివే విద్యార్థులు ఎంతమంది ఉన్నారని , విద్యార్థులకి సాయంత్రం ప్రత్యేక తరగతులు నడుస్తున్నాయ అని స్కూల్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



# ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

**–గంజాయి కేసులతో సంభందం ఉన్న వ్యక్తులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో డిఎస్పీ రెహమాన్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అదేశాల మేరకు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులతో సంభంధం ఉన్న వ్యక్తులకు ఈ రోజు తన కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ గంజాయి కేసులలో సస్పెక్ట్ షీట్స్ తెరవబడి ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా,విక్రయం,సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రవర్తన మార్చుకోని వ్యక్తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కష్టపడి సంపాదించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా గడపాలని సూచించారు.డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడంలో పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించి భాద్యతగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి..**

**కల్వకుర్తి. అక్టోబర్ 23. మన వార్తా ప్రతినిధి** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపిన ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ముందుకు సాగేందుకు విద్యే మూలం అని సూచించారు.కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు.ఆహార పదార్థాల నిల్వలు, పరిశు భ్రత, వంట సామాగ్రి పరిస్థితి వంటి అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , కలెక్టర్ విద్యార్థులతోమాట్లాడుతూవిద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు,అవసరాలుతెలుసుకున్నారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు.పదో తరగతి ఫలితాల్లో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలి, ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతోంది. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.అలాగే వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి అవి కూడా చక్కగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలి, సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి పెట్టాలి. కష్టాలు వచ్చినా చదువును పక్కన పెట్టకండి, విద్యార్థులు విషయాన్ని అర్థం చేసుకుంటూ విద్య నేర్చుకుంటేనే మీరు భవిష్యత్తులో విజయవంతం అవుతారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధన పద్ధతులు అవలంబించాలి. విద్యార్థుల అభ్యాస స్థాయిని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే సూచించారుజిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.




## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**–మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ రత్నం..**

**మొయినాబాద్ అక్టోబర్ 23 :మన వార్త ప్రతినిధి** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఆర్థికంగా ఆరోగ్యం పట్ల ఎంతో కృషి జరుగుతుందని మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం) పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నగరంలోని ఏఐజి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరంలో లివర్, రక్త పీడనం, షుగర్, బీపీ, ఇతర జనరల్ చెకప్ లతో పాటు ఫైబ్రో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి రోగులకు కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం)మాట్లాడుతూ మోత్కుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గ్రామంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏవైనా సాధించవచ్చునని తెలిపారు. హాస్పిటల్ ద్వారా వైద్యులు దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ కులకర్ణిలు పాల్గొని రోగులను అన్ని విధాలుగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి విశేష స్పందన రావడంతో ఆసుపత్రి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రోగులకు కావాల్సిన మందులు ఇవ్వడం ద్వారా గ్రామస్తులు హాస్పిటల్ వైద్యులను హాస్పిటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, బీజేపీ మొయినాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బొౠరా శేఖర్, కార్తీక్, ప్రశాంత్, విజయ్, శ్రీకాంత్, చంద్రయ్య, కీర్తి, గ్రామ యువకులు, ఆశ వర్కర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## పుట్టు పట్టు చీర వేడుకలో బీసీ నాయకులు



**దేవరకద్ర,అక్టోబర్23(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామంలో సిపిఎం కార్యదర్శి మనివర్ధన్ ఆయన కూతుర్ల పుట్టు పట్టు చీర వేడుక కార్యక్రమంలో గురువారం నాడు ఐక్య వేదిక జిల్లా నాయకులు పల్లెపాగ విజయ్ కుమార్,బీసీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మనివర్ధన్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రవి కుమార్,కావలి అశోక్ కుమార్,లక్ష్మి నారాయణ,లక్ష్మన్న,చెన్నయ్య,మొగిలి,రాము,మహేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినా చింతపల్లి వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి,అక్టోబర్ 23 మన వార్త ప్రతినిధి:**హైదరాబాద్ లోని లక్డికాపూల్ డిజిపి కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారి డిజిపి శివధర్ రెడ్డిని మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ కలిసి శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా డీజీపీ కి కలకొండ గ్రామంలో ఇటీవల జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ గేట్స్ సీ.సీ. కెమెరాలు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని, సైబర్ క్రైమ్ దొంగతనాలు వంటి వాటిని అరికట్టేందుకు కలకొండ గ్రామంలో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అవి దొంగతనాలు అరికట్టడం సీసీ కెమెరాల పాత్ర కీలకంగా ఉంటుందని కెమెరాలు పెట్టించడం జరిగిందని డిజిపి శివధర్ రెడ్డికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు.సీ.సీ.కెమెరాలను భారీ గేట్లను ప్రారంభించడానికి ఒకరోజు ముఖ్యఅతిథిగా రావాలని కోరారు.ఈ కార్యక్రమంలోనాగిల్ల మాసయ్య. చింతపల్లి మల్లేష్. కే యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో అమరవీరుల కోసం రక్తదాన శిబిరం




**కోరుట్ల, అక్టోబర్ 23 (మన వార్త):** పోలీస్ అమరవీరుల మాసోత్సవాల నేపథ్యంలో జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ శిబిరం శనివారం (తేదీ 25-10-2025) మెట్ పల్లి సర్కిల్ కార్యాలయం వద్ద జరుగనుంది. ఈ సందర్భంగా ఎస్సై ఇబ్రహీంపట్నం మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకునే భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రాంతీయ యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. యువత సమాజ సేవలో భాగమైన ఈ రక్తదానం ద్వారా మానవతా విలువలను ప్రతిబింబించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

**-చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య...**

**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 23:మన వార్త ప్రతినిధి**మున్సిపాలిటీ చిలుకూరు హిమాయత్ నగర్ మొయినాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతిపేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుందన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ నాయకులు షాబాద్ దర్శన్, మహేందర్ ముదిరాజ్, అశోక్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,రామ్ రెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయిద్దీన్ మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు కడితేనే లోపలికి.. లేదంటే బయట...



**-మొయినాబాద్ రెయిన్బో స్కూల్ యాజమాన్యం దాష్టికం..**

**మొయినాబాద్ అక్టోబర్ 23:మన వార్త ప్రతినిధి**మొయినాబాద్ మండల కేంద్రం లోని రెయిన్బో పాఠశాల యాజమాన్యం కనీసం సమాజ స్పృహ లేకుండా ఫీజులు కట్టలేదని పిల్లలను బయట కూర్చోబెట్టడం ఏమిటని అని పీజులు కడితేనే లోపలికి లేదంటే బయటికి అని స్కూల్ పిల్లలని బయట కూర్చోబెట్టడం అన్యాయం అని ఫిజుల విషయం ఏమైనా ఉంటే తల్లితండ్రులకు సంప్రదించాలి అని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. ఇలాంటి పాఠశాలల పైన విద్య శాఖ అధికారులు స్పదించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## సోలార్ పవర్ లైన్ ఏర్పాటు పరిశీలన

**మధిర,అక్టోబర్ 23(మన వార్త):**మధిర సబ్ డివిజన్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం



వెంకటాపురం సబ్ స్టేషన్‌కు అనుసంధానంగా సోలార్ పవర్ సరఫరా చేసే విద్యుత్ లైన్ల ఏర్పాట్లను గురువారం ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ల ఏర్పాట్ల వివరాలను ఎస్ఈ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మహిళా స్వయం సహాయక గ్రూపులకు ఆర్థిక స్వలాభం చేకూర్చే విధంగా ఎస్ జి హెచ్ గ్రూపులో నిర్వహణలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తిని చేసి వెంకటాపురం సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ,సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడిఈ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్ఫార్మర్స్ ఏఈ భోజ్య, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనూష,ఎర్రుపాలెం మండలం ఎండిఓ సురేందర్,ఏపీఎం హరి నారాయణ పాల్గొన్నారు.

## ఎస్ టి ఇంటర్ డిగ్రీ బాలికల వసతి గృహాల తనిఖీ...

**-వసతులపై ఆరా తీసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత...**

**-హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు...**

**-వసతుల గురించి విద్యార్థులతో ఇరువురి ముఖాముఖి..హాస్టల్ ఇన్చార్జ్ తక్షణమే చర్యలు చేపట్టాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి



కార్యదర్శి వి మాధవి లత , జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు గురువారం రోజు సింగన్నగూడెంలోని ఎస్.టి ఇంటర్ , డిగ్రీ బాలికల వసతి గృహమును ఆకస్మికంగా సందర్శించి వసతుల లేమిని గుర్తించి విద్యార్థినులతో ముఖాముఖి అడిగి తెలుసుకొని హాస్టల్ ఇంచార్జికి వసతులలేమిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ,మెను ప్రకారం బాలికలకు అందించవలసిన ఆహారాన్ని , శుభ్రమైన త్రాగు నీటిని అందించాలని ఎటువంటి లోపం జరిగిన ఉపేక్షించేది లేదని సూచించారు. ఈ సందర్శనలో హాజరైన ఇంచార్జి జిల్లా హాస్టల్స్ అధికారి సాహితికి అల్పాహారం , భోజన , పాలు ఇతరముల సదు పాయాలపై జిల్లా వ్యాప్తంగా సమీక్షించి తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా న్యాయ సంస్థ కార్యదర్శి మాధవి లత , జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు సూచించారు.

## రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలని దున్నపోతుకు

# వినతి పత్రం ఇచ్చిన లక్ష్మీదేవి పల్లి బిఆర్ఎస్ పార్టీ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 23( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల తో బి ఆర్ ఎసపార్టీ లక్ష్మిదేవిపల్లి మండలనాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా లక్ష్మిదేవిపల్లి పరిధిలోని,హేమచంద్రపురం గ్రామాల్లో పాడైపోయిన రోడ్లకు తట్టెడు మట్టి రోడ్డు వెయ్యని అధికారులు చాలపెద్ద పెద్దగొయ్యి పడింది మార్గంలోని వద్ద ధ్వంసమైన ప్రధాన రాహదారులపై నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. హేమచంద్రపురం గ్రామంలో ధ్వంసమై, గుంతలమయమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని లక్ష్మీదేవి పల్లి లో గుంతలు లెవెల్ మరమ్మతులు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం( పిఆర్) కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులకు డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టివెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో, ఈ ఒక్క కార్యక్రమంలో పాల్గొన్న కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు,రజాక్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, రాజవరపు మురళి, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, గోనె సురేష్, బద్రు, అజ్మీర బాలు, కల్లు గడ్డ సురేష్, తరాల దాము, తరాల మహేష్, జక్కుల శ్రీను, తరాల మల్లేష్, జల్లారపు ప్రవీణ్, సంగే%శీ% నాగేందర్ బాబు, నరాల నరేష్, బోసు శివ, సాగంటి రవి, మాలోత్ చిన్న నాయక్, తంబాల శీను, తదితరులు పాల్గొనడం జరిగింది

## భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**-బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు..**

**కోరుట్ల, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి):**హైదరాబాద్ శివారు పోచారం పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దల్ కార్యకర్తలు సోనూ సింగ్ మరియు ప్రశాంత్ సింగ్ పై ఏంఐఏం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, గోవులను కాపుడుతున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం ఇది దుర్మార్గమైన చర్య అని. హిందువుపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు అన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో నాగుపాము హల్చల్ కొట్టి చంపిన ప్రధానోపాధ్యాయులు



**చిన్న శంకరంపేటఅక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నాగుపాము హల్చల్ చేసింది పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గాలయ్య తరగతులు నిర్వహిస్తుండగా నాగుపాము రావడం హల్చల్ చేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురయ్యారు, గమనించిన ప్రధానోపాధ్యాయులు అప్రమత్తమై నాగుపామును కొట్టి చంపారు దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఊపిరి పిలుచుకున్నారు.

## కంటి ఆపరేషన్ ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం అక్టోబర్ 23 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో గత కొంత కాలంగా కంటి చూపు మందగించిన సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు దారి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా మారేడిపూడి బ్రహ్మం, ధర్మరాజుల సమ్మయ్య, అట్టం జగన్నాధం,మునిగేల నర్సింహ్,రేగళ్ల కళావతికి అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, యూత్ సభ్యులు సోలం సుధాకర్, సొలం ఓంపతి,పోడెం సురేష్,బంద రాము,గగ్గురి రమేష్,బట్ట నారాయణ, చీడెం పుల్లయ్య,బట్ట శేఖర్,బట్ట నాగేస్,కొక్కురి రాజు, మంచర్లనాగరాజు, బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు గురుమూర్తి,మంచెర్ల నరేష, మాటూరి సుదర్శన్. మంచర్ల అబ్బరాజు,సొలం చంటి, కుంట సందీప్,బంధ సాంబం, కుంట సంపత్,మాటూరి నర్సింరావు గ్రామస్తులు పాల్గొని అభినందించారు.

# ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



**కోదాడ అక్టోబర్ 23(మన వార్త ప్రతినిధి )**ఉపాధ్యాయుల అంకితభావంతో బోధించడంతో పాటు సొంత ఖర్చులతో విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన కోదాడ బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు సైదులు, కాజా మియా, మార్కండేయలను ఆయన అభినందించారు. విద్యార్థులు ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్ష బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిస్తున్న తీరును ఆయన అభినందించినారు.

## బిక్షాటన చేసి బోరు మోటార్ రిపేర్ చేయించినహర్యానాయక్ తండ గ్రామస్తులు



**కల్వకుర్తి. అక్టోబర్ 23.మన వార్త ప్రతినిధి**.తలకొండపల్లి మండల పరిధిలోని హర్యానాయక్ తాండ ఒకటో వార్డులో బోరు మోటర్ కాలిపోయింది.రిపేరు చేయించమని గ్రామ పంచాయతీ కార్యదర్శిని గత నెల రోజులుగా గ్రామస్తులు విన్నవించిన,రిపేర్ చేయకపోవడంతో పాటు పంచాయతీలో నిధులు లేవని ఆయన చెప్పారు.దీంతో గ్రామస్తులు కొర్ర కృష్ణ నాయక్ దృష్టికితీసుకువెళ్లారు.స్పందించి గ్రామస్తులతో కలిసి బోరు మోటర్ రిపేరు కొరకు బిక్షాటన చేశారు.బిక్షాటన చేస్తే రూ,1000/- వచ్చినాయి.మోటర్ రిపేరుకు ఇంకా రూ,4000.లను కొర్ర కృష్ణ నాయక్ తన సొంత నిధులు ఇచ్చి మోటర్ రిపేరు చేయించి,ప్రజల దాహార్తిని తీర్చి సమస్యను పరిష్కరించారు.మంచినీటి సమస్య కొరతను పరిష్కరించిన కొర్ర కృష్ణ నాయక్,ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ.సురేష్,కే.శంకర్,శ్రీను,ఈ.వెంకటేష్,రవి,భాస్కర్,శంకర్,శ్రీను,వినోద్,శివ,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల మెయిన్ రోడ్డులో భారీ అక్రమ నిర్మాణంపై ఎవరి వాటా ఎంత..?

**-టీపీఎస్ అధికారికి సమాచారం ఇచ్చిన కూడా చర్యలు శూన్యం...**

**-మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 23, మనవార్త** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రెండవ డివిజన్ లోని చెంగిచెర్ల మెయిన్ రోడ్డు లో భారీ అక్రమ నిర్మాణం అధికారుల అండతో యాదేచ్చగా కొనసాగిస్తున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ మామూళ్లకు



కక్కుర్తి పడుతూ బాధ్యతలు మరిచిన అధికారులు సదరు అక్రమ నిర్మాణదారునికి సహకరిస్తుండగా యదేచ్చగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా తమ జేబులు నింపుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణాల పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మక్కల కొనుగోళ్లు ప్రారంభం



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్ లో గురువారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పత్తి మార్కెట్ యార్డ్ లో కరీంనగర్ జిల్లా సహకార మార్కెట్ సొసైటీ ద్వారా మార్కెట్ చైర పర్సన్ పుల్లూరు స్వప్న సదానందం ,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ,గ్రేడ్ వన్ సెక్రటరీ ఆర్.మల్లేశం మరియు గ్రేడ్ టు రాజ, సెంటర్ ఇంచార్జీ ఎగిత అశోక్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు పండించిన మక్కలను దళారులకు అమ్మకుండా నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి రూ .2400 మద్దతు ధర పొందాలని ఛైర్ పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటాము మంజూరు చేయండి..




**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):**ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరుకు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసింది ఎప్పుడు అంటూ లబ్ధిదారులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు కట్టుకోవాలి ప్రతి వ్యక్తి జీవితం ఒక కలగా ఉంటుంది నిరుపేదలకు సంతింటే కలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఏళ్లు అందించేలా ఇద్దరమ్మాయిల పథకం ప్రవేశపెట్టింది. ఆర్థికంగా వెనుకబడిన ఇల్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందజేస్తుంది. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. మంజూరు పత్రాలు అందని లబ్ధిదారులకు రెండవ విడతలో అవకాశం ఉందని అధికారులు చెప్పడంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ దిశలో కొంతమంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు.కొన్ని ప్రాంతాలలో ఇండ్లు పూర్తి చేసుకొని గృహప్రవేశం చేశారు. పట్టణంలోని పలు వార్డులలో కొందరు లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోలేమని మంజూరు పత్రాలను అధికారులకు తిరిగి అందజేశారు. ఇల్లు మంజూరై నిర్మించుకునేందుకు సుముఖత వ్యక్తం చేయని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన దరఖాస్తుదారులకు ఇల్లు కేటాయించాలని గత నెల క్రితం జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో అర్హులైన లబ్ధిదారులకు ఆశలు చిగురించాయి.తలకు కూడా ఇల్లు నిర్ణించుకోవాలనే కళ నెరవేరబోతుందని ఆశపడ్డారు. కానీ నెల గడుస్తున్నా అరులైన లబ్ధిదారులను గుర్తించలేదని,,గుర్తించినా ఉన్నతాధికారులకు అందించలేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మేము ఇల్లు కట్టుకుంటాము మంజూరు చేయండి అని లబ్ధిదారులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.అధికారులు రేపు మాపు అంటూ దాటవేస్తున్నారు.చిగురించిన ఆశలు సన్నగిల్లుతున్నాయి.అసలు ఇల్లు కట్టుకునే భాగ్యం వుందో లేదో అని నిరుత్సాహ పడుతున్నారు.ఇల్లు నిర్మించుకోవడానికి త్వరగా లబ్ధిదారులకు మంజూరు చేయాలని అధికారులను లబ్ధిదారులు కోరుతున్నారు.

## అందోల్ నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**-రోడ్ల నిర్మాణ, మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలి ..**

**-గార్లపల్లి - అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై మంత్రి సమీక్ష.**



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 23, మనవార్త.** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి మెదక్ జిల్లాల పంచాయత్ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో విస్తరించి ఉన్న అందోల్ నియోజక వర్గ పరిధిలో పంచాయతీ రాజ్ శాఖ అద్వర్యంలో చేపట్టుతున్న రోడ్ల నిర్మాణ పనులు, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అందోల్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ అద్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న రోడ్ల నిర్మాణ, మరమ్మత్తుల పనులు, కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు, వివిధ పాఠశాలలలో నిర్మిస్తున్న టాయిలెట్స్ బ్లాక్స్ ల నిర్మాణ పనులపై చర్చించారు. నియోజకవర్గం లో చేపట్టిన మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే కనెక్టింగ్ రోడ్స్ ల పనులు త్వరగా పూర్తి చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం, సంగారెడ్డి జిల్లా రహదారుల భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గార్లపల్లి - అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై చర్చించారు. ఈ సమీక్షలో పీఆర్ డిపార్ట్మెంట్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఎస్ ఈ జగదీశ్వర్, నర్సిములు, ప్రభాకర్, కృష్ణ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఈఈ నర్సిములు,డీఈ రవీందర్ లు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు



**-స్వస్తి వాచకంతో స్వాగతం పలికిన అర్చకులు..**

**-నాగిరెడిఅద్దాల మంటపంలో ఆశీర్వాదం అందజేత..**

**వేములవాడ, అక్టోబర్ 23 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

# భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్లో గోవర్ధనగిరి పూజ



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక భక్తి వేదాంత ఇనిస్ట్యూట్ పరమహంస ప్రభుజి ఆధ్వర్యంలో గురువారం రోజు సాయంత్రం ఘనంగా గోవర్ధనగిరి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దామోదర హారతి , భగవద్గీత ప్రవచనం , అనంతరం అన్నా ప్రసాదా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తి వేదాంత ఇనిస్ట్యూట్ ప్రభుజి మాట్లాడుతూ దేవాది దేవుడు కృష్ణ భగవానుడు అనంతమైన అవతారాల యొక్క లీలలను కలియుగంలో శ్రావణం చేసినంత మాత్రాన సకల పాపముల నుండి విముక్తి పొంది జీవితం ఆనందమయం కాగలరని అలాగే కలియుగం యొక్క ముఖ్యమైన ధర్మము హరినామ సంకీర్తన అని శాస్త్ర సహితంగా వివరించి మరెన్నో ఇతర విషయాలు అందించ బడ్డాయని..ఈ కార్యక్రమానికి భక్తి వేదంతా ఇన్స్టిట్యూట్ సభ్యులు బంధుమిత్రులతో విచ్చేసి గోమాత గోవర్ధన దామోదర దివ్య ఆశీస్సులు పొందుతామని ధ్యానము జపమాల ద్వారా సమస్త దుఃఖముల నుండి విముక్తి పొంది ఆనందమయ జీవితానికి సోపానం అవుతుంది. ఈ కార్యక్రమంలో భక్తి వేదాంత ఇనిస్ట్యూట్ పరమహంస ప్రభుజి , నందీశ్వర్ ప్రభుజి , మాధవరెడ్డి ప్రభుజి , డోగిపర్తి ఓం ప్రకాష్ , అంబరుషి , లలిత ప్రసాద్ ప్రభుజి , బాలరాజు ప్రభూజి , మాతాజీలు రాధిక , శ్రీదేవి , అరుణ్ జ్యోతి , నాగమణి , రాణి , లత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 23 ( మన వార్త (ప్రతినిధి)**ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'ఉప్పు కప్పురంబు' ఓటీటీ సందడి



హైదరాబాద్: అక్టోబర్ 23, 2025 : 2025లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విభిన్న కథా చిత్రం 'ఉప్పు కప్పురంబు' ఓటీటీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఈ సినిమా హాస్యం, గ్రామీణ వాతావరణం మరియు ఒక సామాజిక సమస్యకు చేయూతనిచ్చే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. ఈ చిత్రం సాధారణంగా తెలుగు సినిమాలలో కనిపించని ఒక ముఖ్యమైన సామాజిక అంశాన్ని ఎంచుకుని, దాని చుట్టూ అల్లిన హాస్య సన్నివేశాలతో వినోదాన్ని పంచుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామీణ పరిసరాలు, అక్కడి ప్రజల జీవన విధానం మరియు వారి మధ్య ఉండే చిన్నపాటి సమస్యలను దర్శకుడు సహజంగా తెరకెక్కించడంలో విజయం సాధించారు. థియేటర్లలో ఈ సినిమా చూసిన ప్రేక్షకులు అందించిన సానుకూల స్పందన, ఇప్పుడు ఓటీటీలో దీనికి మరింత ఆదరణ లభిస్తుందని నమ్మకాన్ని పెంచుతోంది. 'ఉప్పు కప్పురంబు' డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ సినిమా రేపో, మాపో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. సినిమా విడుదల తేదీ వివరాలు వెల్లడించకపోయినా, ఈ వారంతంలో, అంటే శనివారం లేదా ఆదివారం సాయంకాలానికి మంచి 'వీకెండ్ రిలీజ్' (వారాంతపు విడుదల)గా ఉండే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. లేదా ఈ రాత్రికి, అంటే మధ్యరాత్రి తర్వాత కూడా స్ట్రీమింగ్ మొదలయ్యే అవకాశం ఉంది. థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులు, ఇప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే హాయిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. ఆడియెన్స్‌కు సరైన విందు: వేచి చూస్తున్న వారాంతంప్రస్తుతం విడుదలవుతున్న భారీ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా, ఒక చక్కటి హాస్యభరితమైన, ఫ్యామిలీతో కలిసి చూడదగిన సినిమా కోసం ఎదురుచూసే ప్రేక్షకులకు 'ఉప్పు కప్పురంబు' సరైన విందు భోజనం వంటిది. పెద్దగా హడావుడి లేకుండా, నిశ్శబ్దంగా విడుదలై మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, ఓటీటీలో కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. ఈ వారాంతంలో ఈ సినిమా ఓటీటీలోకి అడుగుపెడితే, వీక్షకులు తమ ఖాళీ సమయాన్ని సరదాగా, వినోదంగా గడపడానికి చక్కటి అవకాశం దొరికినట్లే అవుతుంది. అందుకే, తెలుగు సినీ అభిమానులు ఈ సినిమా స్ట్రీమింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# ఓటీటీలో కుటుంబమంతా చూడదగిన హాస్య చిత్రం!



**– జాతకాల చుట్టూ అల్లిన హాస్య విందు...**


**హైదరాబాద్: అక్టోబర్ 23, 2025 :** 'సారంగపాణి జాతకం' చిత్రం ఓటీటీ వేదికపైకి రాబోతుండటం సినీ ప్రేక్షకులలో ఉత్సాహాన్ని నింపుతోంది. 2025 ఏప్రిల్ నెలలో థియేటర్లలో విడుదలైన ఈ వినోదాత్మక చిత్రం, మే 23 నుండి ప్రముఖ ఓటీటీ సంస్థ అయిన అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సినిమా ముఖ్యంగా రాశిఫలాలు, యాత్రలు, హాస్యం మరియు సామాజిక అంశాలను ప్రధానంగాచేసుకొని రూపొందించబడింది. జాతకాలపై నమ్మకం, వాటి చుట్టూ జరిగే విచిత్ర సంఘటనలను హాస్యభరితంగా చూపించడం ఈ సినిమా యొక్క ప్రధానాకర్షణ.థియేటర్ల తర్వాత ఓటీటీలో సందడి థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీ ద్వారా మరింత మంది ప్రేక్షకులకు చేరువ కానుంది. ఈ సినిమా ప్రధానంగా లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ (తేలికపాటి వినోదం) కోరుకునే వారికి ఎంతో అనుకూలంగా ఉంటుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసి నవ్వుకునే విధంగా దీని కథనం, సన్నివేశాలు ఉంటాయి. నేటి ఆధునిక యుగంలో కూడా జాతకాలు, రాశిఫలాల చుట్టూ తిరిగే సంఘటనలను, వాటిలోని లోటుపాట్లను సరదాగా చర్చిస్తూ, ఒక సామాజిక సందేశాన్ని కూడా ఈ చిత్రం అందిస్తుంది. వారాంతంలో రిలాక్స్ అవుతూ, ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడగలిగే చక్కటి తెలుగు సినిమా కోసం ఎదురుచూసే వారికి ఇది సరైన ఎంపిక.

# 'అరుంధతి' రీమేక్‌లో శ్రీలీల



హైదరాబాద్: అక్టోబర్ 23, 2025 : ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న కథానాయికలలో ఒకరైన శ్రీలీల పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె కెరీర్‌ను అమాంతం కొత్త శిఖరాలకు చేర్చే ఒక కీలక పాత్రకు ఎంపికైనట్లు సినీ వర్గాలలో గట్టిగా వినిపిస్తోంది. ఆ పాత్ర మరేదో కాదు, 2009లో విడుదలై తెలుగు సినిమా చరిత్రలో మహిళా ప్రధాన చిత్రాలలో ఒక మైలురాయిగా నిలిచిన 'అరుంధతి' చిత్రంలోని ముఖ్య పాత్ర. ఈ ద్విపాత్రాభినయం, ముఖ్యంగా శౌర్యంతో కూడిన 'జేజమ్మ' పాత్ర అనుష్క శెట్టికి స్టార్‌డమ్‌ను మాత్రమే కాక, నటిగా గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టింది. అలాంటి శక్తివంతమైన పాత్రను రీమేక్‌లో పోషించడానికి శ్రీలీల అంగీకరించారనే వార్త సోషల్ మీడియాలో నిమిషాల్లోనే వైరల్‌గా మారింది. ఇది ఆమెపై ఉన్న విశ్వాసాన్ని, అలాగే భారీ సినిమాలకు దీటుగా మహిళా ప్రధాన చిత్రాలలో కూడా నటించడానికి సిద్ధంగా ఉన్నారనే ఆమె ధైర్యాన్ని సూచిస్తోంది.కెరీర్ ప్రణాళిక: కొత్త అధ్యాయానికి శ్రీకారం 'అరుంధతి' లాంటి భారీ రీమేక్‌కు అంగీకరించడం అనేది శ్రీలీల తన కెరీర్‌ను ఒక ప్రణాళికతో ముందుకు తీసుకువెళ్తున్నారని స్పష్టం చేస్తుంది. ఇప్పటికే ఆమె చేతిలో ఉన్న పెద్ద హీరోల చిత్రాల (పెద్ద బడ్జెట్ సినిమాలు) పరంపరతో పాటు, ఇలాంటి కథానాయిక ప్రాధాన్యత ఉన్న సినిమాలలో నటించడం ద్వారా ఆమె తన మార్కెట్‌ను, నటిగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తున్నారు. ఈ రీమేక్ విజయం సాధిస్తే, ఆమె కేవలం రొమాంటిక్ లేదా ఫ్యామిలీ సినిమాలకే కాకుండా, శక్తివంతమైన, యాక్షన్-డ్రామా సినిమాలకు కూడా సరైన ఎంపిక అని నిరూపించుకున్నట్లవుతుంది. ఈ సినిమా నిర్మాణ సంస్థ, దర్శకుడు ఎవరనే వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కానప్పటికీ, ఈ ప్రాజెక్ట్ ఖచ్చితంగా శ్రీలీల కెరీర్లో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.

# 'పుష్ప 2' ఓటీటీ సందడి: నెట్‌ఫ్లిక్స్‌లో పుష్పరాజ్ వేట!



– భారీ అంచనాలు: పాన్-ఇండియా సంచలనం రాక...

హైదరాబాద్: అక్టోబర్ 23, 2025 : పాన్-ఇండియా స్థాయిలో అత్యంత భారీ అంచనాలతో రూపొందిన చిత్రం 'పుష్ప 2: ది రూల్' ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతోంది. అల్లు అర్జున్ నటన, సుకుమార్ దర్శకత్వం మరియు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం కలిసిన ఈ భారీ బడ్జెట్ సినిమా విడుదలైనప్పటి నుంచే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. యాక్షన్, డ్రామా, అద్భుతమైన వినోదం మేళవించిన ఈ చిత్రాన్ని ఓటీటీలో చూసేందుకు ప్రేక్షకులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు పుష్పరాజ్ సాహసాలను తమ ఇళ్లలోనే హౌస్‌ఫుల్ బెడద లేకుండా వీక్షించేందుకు సిద్ధమవుతున్నారు.

# కెరీర్‌లోనే తొలిసారి విరాట్ కోహ్లీకి డబుల్ డకౌట్ నిరాశ



అడిలైడ్: ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పరుగులు చేసేందుకు ఇబ్బందులుపడుతున్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో రెండు వన్డేల్లో ఇప్పటి వరకు ఖాతా తెరువలేకపోయాడు. 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయ్యాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో మ్యాచ్ అడిలైడ్‌లో జరుగుతోంది. మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి.. తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత్ ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగింది. ముందుగా బ్యాటింగ్ చేస్తున్న భారత్‌కు ఆరంభంలో ఎదురుదెబ్బ తగిలింది. ముందుగా బ్యాటింగ్ చేస్తున్న భారత్ పవర్‌ప్లేలో రెండు వికెట్లు కోల్పోయింది. జేవియర్ బార్ట్‌లెట్ తన రెండవ ఓవర్‌లో భారత్‌కు రెండు ఎదురుదెబ్బలు తగిలాయి. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మిచెల్ మార్ష్ క్యాచ్ ఇవ్వగా.. ఆ తర్వాత కోహ్లీని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 223 రోజుల తర్వాత కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నాడు. పెర్త్ వన్డేకు ముందు కోహ్లీ చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్ తరఫున ఆడాడు. పునరాగమనంలో పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. పెర్త్ వన్డేలో కోహ్లీ ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరాడు. తాజాగా అడిలైడ్ వన్డేలోనూ డకౌట్ అయ్యారు. కోహ్లీ తన కెరీర్‌లో వరుసగా రెండు వన్డేలలో డకౌట్‌గా అవుట్ కావడం ఇదే మొదటిసారి. కోహ్లీ గతంలో అడిలైడ్‌లో రాణించాడు. కానీ, ఈసారి మాత్రం భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అడిలైడ్‌లో ఒక విదేశీ బ్యాట్స్‌మన్ చేసినఅత్యధిక అంతర్జాతీయ పరుగుల రికార్డు కోహ్లీ పేరిట ఉన్నది. అడిలైడ్‌లో 975 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌కు విరాట్ నెట్స్‌లో శ్రమించినా మ్యాచ్‌లో విఫలమయ్యాడు.

# అగ్రస్థానానికి ఆసీస్: మహిళల వన్డే ప్రపంచకప్‌లో

## ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు సాధించుకుంది




ఇండోర్, : మహిళల వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా మరోసారి స్ఫూర్తిదాయక ప్రదర్శనతో అదరగొట్టింది. ఇండోర్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో గెలుపొందుతూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ అన్నాబెల్ సదర్లండ్ బ్యాటింగ్, బౌలింగ్‌లో నిరూపిస్తూ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును దక్కించుకుంది. ఇంగ్లిష్ జట్టు నిర్ణయించిన 245 పరుగుల లక్ష్యాన్ని చేధించడానికి ప్రయత్నిస్తుండగా, ఒక దశలో 68 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన సదర్లండ్ (98లి) ఆష్లే గార్డ్‌నర్ (104లి) తో ఐదో వికెట్‌కు అజేయంగా 180 పరుగుల భాగస్వామ్యం కట్టి ఆస్ట్రేలియాకు ఐదో విజయం అందించింది. ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేసి 244/9కి పరిమితం అయింది. ఆస్ట్రేలియా ఈ విజయం ద్వారా తమ అగ్రస్థానం హక్కును మరింత బలపరిచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల కపట ప్రేమ...

**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్.**



**కరీంనగర్,అక్టోబర్23( మన వార్త ప్రతినిధి):** బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల కపట ప్రేమ వల్కపోస్తుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల కు మద్దతు పలుకుతామని టిఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు ప్రకటించాయి, కానీ ఇందులో ఏ పార్టీ కూడా స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ రావడం ఇష్టం లేదని ఆరోపించారు.ఇటీవల జరిగిన బందులో రాజకీయ పార్టీలు బీసీల జపం చేసింది కానీ ఏ పార్టీ కూడా బీసీల పట్ల అభివృద్ధి పట్ల రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదని,ముఖ్యంగా బిజెపి పార్టీ మొదటి నుండి బీసీ వ్యతిరేకి పార్టీ మండల కమిషన్ రిపోర్టును వ్యతిరేకంగా ఆరోజు బీసీ వ్యతిరేక ర్యాలీలను బిజెపి పార్టీ నిర్వహించింది.మొన్న జరిగిన బందులో బిజెపి పార్టీ నామమాత్రంగా బందులో పాల్గొందని, కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణంలో కేవలం కొంతమంది నాయకులు తూతూ మంత్రంగా బందులో పాల్గొన్నారని ఆరోపించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి రిజర్వేషన్లు అమలు చేసేది మైనార్టీ వారు బీసీల్లో కలిశారని చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది. అలాగే టిఆర్ఎస్ పార్టీ 33 శాతం నుండి రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించింది ఇప్పుడు బీసీల పట్ల ప్రేమ ఉన్నట్టు నటిస్తుంది.కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తశుద్ధి లేకుండా జీవో నెంబర్ 9 విడుదల చేసి కోర్టులో ఓడిపోతామని తెలిసి జీవోను విడుదల చేసి బీసీలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా బీసీ కులబాంధవులరా మనమందరం ఏకమై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం సాధించేంతవరకు పోరాటం చేసి సాధించుకుందాం మని తెలిపారు.

# వెలగని వీధి దీపాలు..ప్రజలు ఇబ్బందులు...



**జమ్మికుంట, అక్టోబర్ 23( మన వార్త ప్రతినిధి):** విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పట్టణంలోని రైల్వే వంతెన చివర నుండి హుజూరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు గత నాలుగు రోజులుగా వెలగడం లేదు.వాహనదారులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల ముందున్న లైట్ల వెల్తురు తో రాత్రి పది గంటల వరకు కాస్త వెల్తురు వుంటుంది. రాత్రి పది దాటిందంటే చీకటి మయంగా మారుతుంది. చీకట్లో వాహనదారులు ప్రయాణం కొనసాగించడం కత్తిమీద సాములా తయారైంది.కుక్కలు తిరుగుతుండడంతో వాహనాలకు అడ్డుతగిలి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.నిత్యం జమ్మికుంట హుజూరాబాద్ మధ్య తెల్లవార్లూ రాకపోకలు సాగుతుంటాయి.ప్రమాదాలు జరగక ముందే వెలగని వీధి దీపాలను మరమత్తులు చేయాలని మున్సిపల్ అధికారులను వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# కృత్రిమ మేధస్సుకు పట్టం: నిరుద్యోగులకు ఏఐ వరం!

– ఏఐ ప్రతిభకు భారీ డిమాండ్: అవకాశాలు అమాంతం పెరిగాయ్...



ముంబై: అక్టోబర్ 23, 2025 : కృత్రిమ మేధస్సు ప్రస్తుతం నిరుద్యోగులకు ఒక గొప్ప వరంగా మారింది. ఈ అధునాతన ఏఐ టెక్నాలజీ నైపుణ్యాన్ని అందిపుచ్చుకుంటున్న వారికి దేశీయంగానే కాక, విదేశాల్లోనూ భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఈ ఏఐ ప్రతిభ కలిగిన వారి కోసం టెక్నాలజీ సంస్థలతో పాటు ఐటీ కంపెనీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ప్రముఖ ఉద్యోగ నియామక వేదిక (హైరింగ్ ప్లాట్‌ఫామ్) సేవలు అందిస్తున్న ఇండీడ్ తన తాజా నివేదికలోనూ ఇదే విషయాన్ని బలపరిచింది. ఏఐ నైపుణ్యం కలిగిన ఉద్యోగాల అవకాశాలు గత నెల చివరినాటికి 11.7 శాతానికి ఎగబాకాయని, గత ఏడాది సెప్టెంబర్‌లో కేవలం 8.2 శాతంగా ఉన్న అవకాశాలు మూడు నెలల క్రితం వరకు 10.6 శాతంగా నమోదయ్యాయని ఇండీడ్ వెల్లడించింది. ఈ గణాంకాలు ఏఐ నిపుణులకు మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉందో తెలియజేస్తున్నాయి.


– టెక్నాలజీ రంగంలో పెరిగిన పెద్దపీట: పెరుగుతున్న జీతాలు....

నూతన టెక్నాలజీ సేవలను అందిపుచ్చుకోవడంలో భాగంగా, దేశీయ ఐటీ సంస్థలు ఈ ఏఐ నైపుణ్యం కలిగిన వారికి పెద్దపీట వేస్తున్నాయని ఏపీఏసీ సీనియర్ ఎకనమిస్ట్ కాల్లమ్ పికేరింగ్ తెలిపారు. భారత్‌తో పాటు సింగపూర్‌లోనూ ఏఐ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో ఏఐ సంబంధిత పోస్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏఐ నైపుణ్యం ఉన్న వారికి లభిస్తున్న జీతాలు కూడా గణనీయంగా పెరిగాయి. దేశీయంగానే నెలకు లక్షల రూపాయల్లో వేతనాలు అందుకుంటున్న నిపుణులు ఉన్నారు. సంస్థలు తమ కార్యకలాపాలను మెరుగుపరచడానికి, కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించడానికి మరియు పోటీలో నిలబడటానికి ఏఐ నిపుణులపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

– రంగాలవారీగా డిమాండ్: ఇంజనీరింగ్, డేటా విశ్లేషణలో ఏఐ వినియోగం...

ఏఐ నైపుణ్యత కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా, వివిధ రంగాలలోనూ విస్తృతంగా వినియోగంలోకి వచ్చింది. రంగాలవారీగా చూస్తే, డాటా అండ్ అనలిస్ట్‌కు సంబంధించి అత్యధికంగా 39 శాతం ఉద్యోగ ప్రకటనల్లో ఏఐ స్కిల్స్‌ను వినియోగిస్తున్నారు. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో 23 శాతం, బీమా రంగంలో 18 శాతం, సైంటిఫిక్ రీసర్చ్‌లో 17 శాతం, మరియు ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్‌లో 17 శాతం మేర ఏఐ నైపుణ్యాలను కోరుకుంటున్నారు. అలాగే మెకానికల్ ఇంజినీరింగ్‌లో 11 శాతం, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో 9.2 శాతం ఉద్యోగాలలోనూ ఏఐ నైపుణ్యాలు కీలకంగా మారుతున్నాయి. ఈ గణాంకాలు అన్ని ప్రధాన రంగాలలోనూ కృత్రిమ మేధస్సు ఎంత లోతుగా పాతుకుపోయిందో, మరియు భవిష్యత్తులో ఈ నైపుణ్యాలకు ఎంత డిమాండ్ ఉంటుందో స్పష్టం చేస్తున్నాయి.

# తామర గింజల అద్భుత ప్రయోజనాలు..!




పూల్ మఖానాను ఎక్కువగా తామర విత్తనాలని కూడా పిలుస్తూ ఉంటారు. చాలామందికి వీటి యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తెలియవు ఇవి ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు అంతకుమించి ఉంటాయి..డయాబెటిస్, జీర్ణ వ్యవస్థలు, ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు..పూల్ మఖానాను తీసుకోవడం వల్ల లభించే అటువంటి ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి మనం తెలుసుకుందాం..పూల్ మఖానాను షుగర్ పేషెంట్లు తినడం వల్ల చాలా ఉపయోగం ఉంది. ఇందులో ఎక్కువగా గ్లైసి మిక్ ఇండెక్స్ కూడా కలిగే ఉంటుంది. దీని వల్ల షుగర్ పేషంట్ల రక్తంలోని సుగర్స్ లెవ్వాల్ ను కూడా పెరగకుండా అడ్డుపడతాయి. అంతేకాకుండా ఇది ఎక్కువగా జీర్ణం అవ్వడం కూడా జరుగుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది.పూల్ మఖానాను అధిక శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది.. అలాగే మలబద్ధకం అజీర్ణం అసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. శరీరంలో ఉండే వాపు నొప్పిని కూడా తగ్గించేలా చేస్తాయి. గుండె జబ్బులు ఇతరత్న దీర్ఘకాలిక వ్యాధులను కూడా తగ్గించడానికి ఉపయోగపడుతుంది. పూల్ మఖానాను ఇన్సులిన్ నిరోధకను కూడా తగ్గిస్తుంది. అలాగే సంతాన ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ తామర గింజలలో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల ఎక్కువగా కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీనివల్ల బరువు కూడా తగ్గు అవకాశం ఎక్కువగా ఉంటుంది. పూల్ మఖానాను ప్రోటీన్, ఫైబర్ ,ఐరన్ ,మెగ్నీషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి.. వీటిని కనీసం 20 నిమిషాలు నానబెట్టి.. ఫ్రై కాని కూర కాని చేసుకొని తినవచ్చు. అయితే ఇందులోకి నిమ్మరసం కొత్తిమీర కలుపు తినడం వల్ల మరింత లాభాలు ఉంటాయి.పూల్ మఖానాను మార్కెట్లో ఎక్కడైనా సరే ఇవి దొరుకుతాయి

# మైదా పిండి ఆరోగ్యానికి హానికరమా?



గోధుమలను పాలిష్ చేసి మరలో వేస్తే మైదా పిండి తయారవుతుంది. గోధుమలపై ఉండే పొరను తీసేస్తారు. దీంతో లోపల మృదువైన పిండి అనేది ఉంటుంది. అదే మైదా పిండి. ఈ పిండిలో అసలు ఎలాంటి పోషకాలు ఉండవు.చాలా మైదా పిండి హానికరం అని తెలీకుండా దీనిని ఎక్కువగా వాడుతూ ఉంటారు.ఎందుకంటే గోధుమ పిండి కన్నా మైదా పిండి చాలా తక్కువ ధరకే లభిస్తుంది. అందుకనే హొటల్స్‌లో ఇంకా ఇంట్లో పూరీల తయారీలో దీన్నే ఎక్కువగా వాడుతారు. అలాగే దీంతో బొండాలను కూడా వేస్తారు. ఇంకా దీంతో పాటు గారెలు, ఇడ్లీల తయారీలోనూ కొందరు మైదాను వాడుతారు. ఇలా మైదా వాడకం ఎక్కువైపోయింది. కానీ దీంతో చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్న విషయాన్ని మాత్రం చాలా మంది ఆలోచించడం లేదు.నిజానికి ఈ మైదా పిండి అనేది ఒక వ్యర్థ పదార్థం. ఇందులో అసలు కెమికల్స్ తప్ప ఏమీ ఉండవు. అందువల్ల దీన్ని తింటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే చాన్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. మైదా పిండి తయారీలో వాడే బ్రోమేట్ వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకనే బ్రోమేట్‌ను నిషేధించారు. ఇక చాలా కీటకాలు కూడా మైదాను తిన్న వెంటనే చనిపోతాయి. దానికి కారణం అందులో ఉండే కెమికల్సే. దీన్ని బట్టి మైదా ఎంత ప్రమాదకరమైనదో మీకు ఇట్టే అర్థమవుతుంది. ఇక మైదా పిండితో నీళ్లు కలిపి పోస్టర్లు అంటించేందుకు తప్ప అది ఎందుకూ పనికిరాదు. దీంతో చాలా మంది రవ్వ దోశలు, పరోటా, రుమాలీ రోటీ, కేకులు, కాజా, జిలేబీ, హల్వా వంటి అనేక స్వీట్లు చేస్తారు. కనుక ఇకపై మైదా పిండి వాడకండి.మైదా పిండిని తింటే ఎలాంటి పోషకాలు లభించవు. పైగా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక మైదా పిండిని తెల్లగా చేసేందుకు దానికి అజోడికార్బోనోమైడ్, క్లోరీన్ గ్యాస్, బెంజోల్ పెరాక్సైడ్ వంటి రసాయనాలను కలుపుతారు. చివర్లో పొటాషియం బ్రోమేట్‌ను కలుపుతారు. దీంతో మైదా పిండి చాలా తెల్లగా, మెత్తగా, మృదువుగా తయారవుతుంది.

# స్ట్రాబెర్రిలతో అధిక బరువుకు చెక్..



స్ట్రాబెర్రిల గురించి అందరికీ తెలుసు.. తియ్యగా, పుల్లగా ఉండటం వల్ల పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారు.. స్ట్రాబెర్రీ పండ్లలో పోషకాలు అనేకం ఉన్నాయి.వీటిని పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారు. దీని వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయి.స్ట్రాబెర్రీలో ఉండే రుచి, పోషక విలువల కారణంగా ఈ పండ్లను అనేక రకాలుగా వాడుతారు.. అందుకే మార్కెట్ లో వీటికి డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది..వీటిని రోజు తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పొటాషియం, విటమిన్ కే మరియు మెగ్నీషియం కలిసి ఉండటం వలన ఎముకల పటిష్టతకు స్ట్రాబెర్రీస్ బాగా ఉపయోగపడతాయి. అలాగే వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుంది.. అధిక బరువుతో భాధ పడేవారు వీటిని ఎక్కువగా తీసుకోవచ్చు.. వీటిలో క్యాలరీలు కూడా తక్కువే.. అజీర్ణం, గ్యాస్, మలబద్దకం, అసిడిటీ తదితర సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరంలోని వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి.బరువును నియంత్రించే హార్మోన్ల పని తీరును మెరుగు పరుస్తుంది.. స్ట్రాబెర్రీలలో ఆంథోసయనిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి అడిపోనెక్టిన్ అనబడే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి.. ఇది శరీరంలోని మెటబాలిజం ను నియంత్రిస్తుంది.. దానివల్ల సులువుగా బరువును తగ్గవచ్చు..